## ప్రణాళికాబద్ధంగా చదవాలి

**రాజమహేంద్రవరం- నవభూమి :** అకడమిక్ పరీక్షలకు, పోటీ పరీక్షలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని డీఎస్సీ పరీక్షలకు అభ్యర్థులు సన్నద్ధం కావాలని పోటీ పరీక్షల కోచింగ్ నిపుణుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ప్రణాళికాబద్ధమైన, సృజనాత్మక పఠనంతో డీఎస్సీ విజయం ఖాయమన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో యూటీఎఫ్, డీవైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ అభ్యర్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, గత పరీక్షల ప్రశ్నాపత్రాల మోడల్ చూసుకోవాలని అన్నారు. చాలా కాలం తర్వాత డీఎస్సీ నిర్వహిస్తున్నందున పోటీ ఎక్కువగా ఉంటుందన్నారు. అభ్యర్థులు కొత్త విషయాలు ఎక్కువగా నేర్చుకునే కన్నా తాము చదివిన సబ్జెక్టును మననం చేసుకుంటూ పునశ్చరణకు ప్రాధాన్యమివ్వాలన్నారు. పరీక్షల నిర్వహణకు సమయం కాస్త తక్కువ ఉన్నందున గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. సందేహాలను నివృత్తిచేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు పలు పత్రికల్లో రాసిన వ్యాసాల సంకలనం 'సమకాలీన వ్యాసాలు' అనే పుస్తకాన్ని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి



ఆవిష్కరించారు. ఆయన రాసిన విద్యా మనో విజ్ఞానశాస్త్రం స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులకు ఉచితంగా అందజేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఏ.షరీఫ్, డీవైఎఫ్ఐ బాధ్యులు రాంబాబు, యూటీఎఫ్ నాయకులు పవన్‌కుమార్, కే.విజయగౌరి, వీవీఎస్ఆర్ ప్రసాద్, కే.రమేష్, చిలుకూరి శ్రీనివాసరావు, దయానిధి, రమణమూర్తి, ఎం.శ్రీనివాస్, రూపస్‌రావు, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## ముగిసిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాలు



**మాడుగుల మే 14 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవాలు మంగళవారం తో ముగిశాయి. మంగళవారం రాత్రి శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పుష్పాంజలి సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పువ్వులు సమర్పించి , స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం ప్రముఖ వ్యాపారవేత్త కరణం శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు , దేవి రసాద్ , కొల్లి వెంకట కృష్ణయ్య సహకారం తో నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

## మాజీ ఎంపీ ధరూరు పుల్లయ్యకు నివాళులర్పించిన దాదాగాంధీ





**అనంతపురం మే 14 నవభూమి:**మాజీ పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నేత ధరూర్ పుల్లయ్య అనారోగ్యంతో సోమవారం బళ్లారి లో తుది శ్వాస విడిచారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ ధరూరు పుల్లయ్య భౌతిక కాయానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాదా గాంధీ మాట్లాడుతూ ఉరవకొండ నియోజవర్గం వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామానికి చెందిన ధరూరు పుల్లయ్య కాంగ్రెస్ పార్టీలో దీర్ఘకాల పనిచేశారని రెండు సార్లు ఎంపిగా పనిచేసి అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ధరూరు పుల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనని అన్నారు. ఈ సందర్భంగా ధరూర్ పుల్లయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నేత దాదా గాంధీ పరామర్శించారు. అనంతరం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సోదరి ముస్ టూర్ వేదవతి ఈనెల 8 తేదీన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. వేదవతి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నేత దాదా గాంధీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేదవతి అంత్యక్రియలు గుంతకల్లు పట్టణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దాదా గాంధీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో పాటు వేదవతి కుటుంబ సభ్యులను పరామర్శించారు.


## ప్రారంభమైన రేషన్ కార్డుల ప్రక్రియ



**మాడుగుల మే 14 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో రేషన్ కార్డుల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది.ఈ నెల 30 వ తేది వరకు రేషన్ కార్డుల ప్రక్రియ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తారు.రేషన్ కార్డు లేని వారు కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడం , కార్డుల లో మార్పులు చేర్పులు చేసుకోవడం , తొలగింపులు వంటి కార్యక్రమాలు చేయించుకోవచ్చు.అవసరమైన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మాడుగుల పట్టణ టీడీపీ అధ్యక్షుడు రంజిత్ వర్మ , మరువాడ ఈశ్వర రావు నాయకులు తదితరులు తెలిపారు.

## పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**దెందులూరు-నవభూమి:** దెందు లూరు గ్రామంలోని శ్రీమతి గారపాటి హైమావతి పాఠశాల నందు, పదవ తరగతిలో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరుగుచున్నవి, లెక్కలు సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థులు అందరికి ప్రత్యేకత పరిశీలిస్తున్న లెక్కల మాస్టర్ ఆశీర్వాదం, హెచ్ ఎం జి మల్లికార్జున రావు ప్రత్యేక తరగతులకు హాజరైన ప్రతి విద్యార్థి పాసావ్వాలని ప్రధానోపాధ్యాయులు జి మల్లికార్జునరావు ఆశాభవాన్ని వ్యక్తం చేశారు, పట్టుదలతో చదవాలని తెలియని విషయాలు ఉపాధ్యాయులతో చెప్పించుకోవాలని, అందరూ పాస్ అయి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపినారు, ఉపాధ్యాయులు, గ్రంథ పాలకులు వెంకటేశ్వరరావు, రికార్డు సహాయకులు వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు,



### అనుకోని విపత్తు సంభవిస్తే..

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

◆ **జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్** ◆ **నగరంలోని రాజహంస అపార్ట్మెంట్‌లో ప్రభుత్వ శాఖల మాక్ డ్రిల్..**





**అనంతపురం, మే 14 నవభూమి :**అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో ఉన్న రాజహంస అపార్ట్మెంట్ లో జిల్లా ఫైర్ శాఖ, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని రాజహంస అపార్ట్మెంట్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. అపార్ట్మెంట్లో 77 కుటుంబాలు ఉంటే 400 నుంచి 500 దాకా జనాభా ఉంటుందని, ఇలాంటి స్థలాల్లో మానవ నష్టాలు ఉండే అవకాశాలుంటాయని, అప్పుడు బాంబు పేలితే, ఆ భవనం కూలిపోతే ఏం చేయాలి, సైరన్ మోగినప్పటి నుంచి చివరికి వారు రెస్క్యూ చేసి హాస్పిటల్ కి చేర్చేదాకా వివిధ రకాల డ్రిల్స్ ని మొదట అధికారులు చూపించడం జరిగిందన్నారు. వినూత్నమైన పరికరాల గురించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు కూడా డ్రిల్ గురించి నేర్చుకున్నారన్నారు. తరువాత ఇక్కడున్న పౌరులచేత రెస్క్యూ చేయించడం జరిగిందని తెలిపారు. మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, యువకులకి ఎక్కువగా అవగాహన రావాలని క్విజ్ పోటీలను నిర్వహించామని, ఖచ్చితమైన సమాధానం ఇచ్చిన వారికి బహుమతులు కూడా ఇచ్చామన్నారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీజ్ ఫైర్ ఉన్నా సరే ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం యంత్రాంగం వచ్చినప్పుడు వారికి ఎలా సహకరించాలి అనేది తెలుసుకోవాలన్నారు.అంతకుముందు అకస్మాత్తుగా ఏదైనా విపత్తు సంభవిస్తే...విపత్కర, సంక్షోభ పరిస్థితులు ఎదురైతే....యుద్ధం వల్ల బాంబులు పడి లేదా గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే....అలాంటి సమయంలో ప్రభుత్వం ఏవిధమైన సహాయ చర్యలు తీసుకుంటుంది, వివిధ ప్రభుత్వ శాఖలు ఎటువంటి చర్యలు చేపడతాయి.. ఆయా శాఖల సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను ఏవిధంగా కాపాడతారు...అన్న అంశాలను కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు. బాంబులు, ఇతర ప్రేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే విధానాన్ని కూడా వివరించారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖ, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, తదితర శాఖలు ఈ విన్యాసాల్లో భాగస్వాములు అయ్యాయి. పై అంతస్థులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోవడం, క్షతగాత్రులను అక్కడినుంచి క్రిందకి దించడం, వారికి వైద్య సహాయాన్ని అందించడం, హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బందికి ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ పడటం, అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాని పక్షంలో ఎన్డిఆర్ఎఫ్ దళాలు జత కలవడం, ప్రజల ప్రాణాలను రక్షించి, సహాయ చర్యలు చేపట్టడం తదితర అంశాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ ప్రేరేపిత ప్రమాదాలను సైతం ఎదుర్కొనే విధానాన్ని వివరించి, అధికారులు తమ సన్నద్ధతను తెలియజేశారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, యువకులకి అవగాహన రావాలని క్విజ్ పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్డిఆర్ఎఫ్, జిల్లా ఫైర్ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### స్వయం శక్తి సంఘాల మహిళలు

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

◆ **నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపు** ◆ **అరటి నార ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

**నెల్లూరు,మే 14,(నవభూమి)::**ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని స్వయం శక్తి సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపు నిచ్చారు.బుధవారం ఉదయం నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట ఎంపిడివో కార్యాలయంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరటి నార ఉత్పత్తుల తయారీ శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.అరటి నారతో ఏయే వస్తువులు తయారు చేస్తున్నారు..శిక్షణ ఎలా వుంది... శిక్షణ అనంతరం సొంతంగా వస్తువులు తయారుచేయగలరా? ఎంత ఖర్చు అవుతుంది.. ఎంత ఆదాయం వస్తుంది...మొదల్కైన విషయాలను మహిళలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.మహిళలందరూ సొంతంగా ఆదాయం పొంది కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవడమే ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు చెప్పారు.అరటినారతో తయారైన అన్ని వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి మంచి ఆదాయం చూపిస్తామని, ప్రతిఒక్క మహిళ ఆసక్తిగా మంచి నైపుణ్యంతో శిక్షణ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇంటి నుంచే మెరుగైన ఆదాయం పొందాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వపరంగా అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వ్యర్థాల నుండి సంపద సృష్టించాలనే ముఖ్యమంత్రి ఆలోచన మేరకు రీసైక్లింగ్ యాక్టివిటీస్ ను ముందుకు తీసుకు వెళ్లేందుకు అరటి నారతో వస్తువులు తయారు చేయడానికి మహిళలకు స్కిల్ ఇండియా మిషన్ సహకారంతో శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఇందుకూరుపేటలో 30మంది మహిళలను ఒక బ్యాచ్‌గా ఎంపిక చేసి 30రోజుల పాటు శ్రీకాకుళం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన అప్పమ్మ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా తయారుకావాలనే సీఎం పిలుపుమేరకు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అరటినార ఉత్పత్తులపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ అరటి నారా ఉత్పత్తులు



తయారు చేసేందుకు అవసరమైన మిషనరీ కోసం రుణాలు ఇప్పిస్తామని,మంచి లాభం వచ్చేలా మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అరటినార ఉత్పత్తుల్లో ఎక్కువమంది మహిళలు యూనిట్లు స్థాపిస్తే ఒక క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంగా దీనిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మహిళ స్వశక్తితో స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు.డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలంలో అరటితోటలు అధికంగా వున్నాయని,పంట కోసిన తరువాత వృథాగా మిగిలే అరటి బెరడు నుంచి ఇంటికి అవసరమయ్యే అందమైన బుట్టలు,కుండీలు, సంచులు,మ్యాట్స్,ఇతర చిన్నచిన్న వస్తువులను తయారు చేసేలా శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ అనంతరంగా అరటి బెరడు ఉత్పత్తుల తయారీ మిషనరీ కోసం రుణాలు ఇప్పిస్తామని, ఇంటి నుంచే ఉపాధి పొందవచ్చని వివరించారు. ప్రతి మహిళ కూడా క్రమంతప్పకుండా వచ్చి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్,ఏపిఎం సరిత, ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

### పండుగ వాతావరణంలో

# తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

◆ **ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు** ◆ **విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

**నెల్లూరు,మే 14,(నవభూమి)::**కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు,కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు.మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా పలువురు మంత్రులు,సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు.పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నా,అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం.గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు.అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం.వసతి,రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు.మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు,సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు.రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన



పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు,ఎస్.సవిత, పి.నారాయణ,గొట్టిపాటి రవికుమార్,డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దామచర్ల సత్య,రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి,వీరంకి వెంకట గురుమూర్తి,మంతెన రామరాజు,సి.భూపేష్ రెడ్డి,ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి,జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు,చింతకాయల విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## గన్ని వీరాంజనేయులుకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు





**దెందులూరు మే 14 నవభూమి :**ఏలూరు డిసిసిబి చైర్మన్ మరియు రాష్ట్ర ఏపీ కాబ్ చైర్మన్‌గా నియ మితులైన ఏలూరు తెలుగుదేశం పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు గౌ "లిగన్ని వీరాంజనేయులులి ని భీమడోలులో అయన స్వగృహం వద్ద కలసి పలువురు శుభాకాంక్షలు తెలియజేసిన చింతలపూడినియోజకవర్గం నాయకులు ఏలూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు పాల్గొని గన్ని కి బోకే ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోతునూరులో గ్రంథాలయ వారోత్సవాలు





**దెందులూరు మే 14 నవభూమి :**పోతునూరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరము 13వ రోజు వివిధ స్కూల్స్ నుంచి 18 మంది విద్యార్థిని విద్యార్థులు వచ్చి ఉన్నారు మొదటగా చదివించడం తర్వాత నీతి కథలు చెప్పించడం పద్యాలు చెప్పించడం క్యారం బోర్డ్ ఆడించడం జరిగినవి తర్వాత మరొక రిసోర్స్ పర్సన్ సందీప్ కుమార్ వారి పర్యవేక్షణలో జీకే క్విజ్ పోటీలు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ మీద అవగాహన కల్పించి ఉన్నారు ఆ తరువాత స్నాక్స్ ఇచ్చి పంపించి ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి రాంబాబు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

**తాండ్ర సాంబశివరావు**



**బాపట్ల-నవభూమి :** దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీలో భాగంగా మాజీ సైనికుల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ఈ నెల 16 వ తేదీన అనగా వచ్చే శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు చీల్ రోడ్ సెంటర్ నుండి జమ్ములపాలెం ఫ్లై ఓవర్ దగ్గర అంబేద్కర్ సర్కిల్ వరకు తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీలో అందరూ పాల్గొనాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తో పాటు టీడీపీ నాయకులను, వైసీపీ తరపున కోన రఘుపతి, బీజేపీ తరపున మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, కాంగ్రెస్ తరపున గంటా అంజిబాబు, బిఎస్పీ తరపున రాజారావు, సి పి ఐ, సి పి ఎం, సమాజవాది పార్టీ ల నాయకులను అదేవిధంగా అన్ని కుల సంఘాల నాయకులను అంజుమన్ కమిటీ వారితో పాటు బాపట్ల ప్రజలు అందరూ పాల్గొని, దేశ సైనికులకు మద్దతుగా అమరులైన జవాన్లకు నివాళులు అర్పిస్తూ ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని ర్యాలిని సగౌరవంగా జరుపుకొనుటకు అందరూ సహకరించాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర కోరారు. ముఖ్యంగా రాజకీయ పార్టీల జెండాలు కానీ లేక కుల మతాలకు సంబంధించిన జెండాలు కానీ ప్రదర్శించకుండా కేవలం మన జాతీయ జెండా అయినటువంటి మువ్వన్నెల జెండాను మాత్రామే ఈ విజయోత్సవ తిరంగా ర్యాలీలో ప్రదర్శించాలి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సమావేశంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి , రుక్మధర రావులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలలో తాండ్ర

**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామంలో జరుగుతున్న మున్నం వెంకటేశ్వర రెడ్డి కుమారుడు వెంకట కార్తీక్ రెడ్డి , కుమార్తె మోక్షధన్వి ల నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
గురువారం
15,మే 2025





## క్వారీ గోతుల పూడ్చివేతకు చర్యలు

**రాజమహేంద్రవరం-నవభూమి :** రాజమహేంద్రవరంలోని రామదాసుపేట, సుబ్బారావు నగర్ ప్రాంతాల్లో కంకర కోసం తవ్విన క్వారీ గోతులను పూడ్చే విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశం చారు. ఈ మేరకు మునిసిపల్ కార్పొరేషన్, ఆర్ అండ్‌బీ తదితర శాఖలతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్వారీల లీజు పొందిన 51 సం స్థలు మెటల్(కంకర) తవ్విన తర్వాత సదరు గోతులను మట్టితో పూడ్చాలనే నిబంధన పాటిం చలేదనే విషయం తెలిసింద న్నారు. ఆయా క్వారీ గోతుల వల్ల సమీప ప్రాంతాల్లో నివ సించే ప్రజలు వినియోగించే రహదారి ప్రమాదకరంగా మా రిందన్నారు. ఆ దారిలో వెళ్లే సమయంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. ప్రమాదాలు సంభవించ కుండా చేయడంలో భాగంగా రెండున్నర కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి, ఫెన్సింగ్ వేయడంతోపాటు లై టింగ్, సైన్ బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇవన్నీ పూర్తయ్యేలోపు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు ప్రజలకు అవగాహ న కల్పించాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు సంబంధించి సాంకేతిక అంశాల పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని వేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి క్వారీల ను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మార్గదర్శ కాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. బ్లాక్ లిస్టులో పెట్టిన లీజుదారుల వివరాలను అన్ని శాఖలకు పంపాలని, రిక్లమేషన్ చార్జీల రికవరీ కోసం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఏలూరు డిపో - ఏలూరు జిల్లా




**దెందులూరు మే 14 నవభూమి :**నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో డిపిటి ఓ కార్యాలయము ముట్టడి కార్యక్రమం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.రాజేష్ కుమార్ .ఏలూరు జిల్లా విచ్చేయడం జరిగినది. వారు కార్యక్రమ%శీ%లో పాల్గొని నారు. ఏలూరు జిల్లాలోని మూడు డిపోలు ఏలూరు, జంగారెడ్డిగూడెం ,నూజివీడు ,డిపోలు ఉద్యోగులు పాల్గొన్నారు.మూడు డిపోలు అధ్యక్ష కార్యదర్సులు రాష్ట్ర జోనల్ నాయకులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. డిపో కమిటీలు గారేజి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.ఏలూరు డిపో అధ్యక్షులు టీవీఎస్ ఎన్ ప్రసాద్ , కార్యదర్శి పీ. శ్రీనివాసరావు .ఇంచార్జి కార్యదర్శి %జూఎ్ట్ర% శేఖర్ . పాల్గొన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర నాయకులు %ం%. రాజేష్ కుమార్ జోనల్ మెంబెర్స్ %ం%. ప్రసాదరావు. భారతి ,జిల్లా అధ్యక్షులు జీ. రామారావు కార్యదర్శి బి శ్రీనివాసరావు సభ్యులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నకు సహ కరించిన అందరికి పేరు పేరునా న్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

## నూతన వస్త్రాలంకరణ వేడుకలలో తాండ్ర



**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామంలో జరుగుతున్న మున్నం వెంకటేశ్వర రెడ్డి కుమారుడు వెంకట కార్తీక్ రెడ్డి , కుమార్తె మోక్షధన్వి ల నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## అద్దంకి విద్యకు సీఎస్ఆర్ ఫండ్ అండ దండలు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో








**అద్దంకి , మే 14 (నవభూమి)** అద్దంకి నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, సుమారు రూ.50 లక్షల సీఎస్ఆర్ నిధులతో 76 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో 1,009 ఫ్యాన్లు, 1,160 లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.గత 10 నెలల్లోనే బాలికలకు 550కి పైగా సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి, నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థినికి ఉచితంగా సైకిళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దివ్యాంగులకు 58 మోటారు త్రిచక్ర వాహనాలు, వీధి వ్యాపారులకు 300 తోపుడు బళ్లు కూడా సీఎస్ఆర్ నిధులతో అందించనున్నారు.జె.పంగులూరు, అద్దంకి, సంతమాగలూరు, బల్లికురవ, కొరిశపాడు మండలాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వారికి మెరుగైన విద్యనందించేందుకు మంత్రి కృషి చేస్తున్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గొట్టిపాటి, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలును స్వయంగా పర్యవేక్షిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు.

## తానికొండ దయా బాబు ఆదరణ కూడికలో తెలుగుదేశం పార్టీ నాయకులు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణం 33వ వార్డు లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు ఆదరణ కూడికలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, జీవన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రయ, వార్డు ప్రెసిడెంట్ షాలేమ్ రాజు, తెలుగు యువత బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి అడే వంశీ, కూచిపూడి ఝాన్సీ రాణి కొండలు నజ్మా జాషువా లుదియా జయ అశోక్.



### వేరుశనగ విత్తన పంపిణీకి

# అన్ని విధాలా సిద్ధం కావాలి






**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మే 14 నవభూమి :**వచ్చే ఖరీఫ్ నేపథ్యంలో వేరుశనగ విత్తన పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రైమరీ సెక్టర్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ - 2025లో 50,592 క్వింటాల విత్తన వేరుశనగను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విత్తన పంపిణీకి సంబంధించి రోజువారి యాక్టివిటీలను తయారు చేయాలని, ఏ రోజు ఎక్కడ నిల్వ పెట్టాలి, పంపిణీ ఎప్పుడు చేపట్టాలనేది ప్రణాళిక రూపొందించాలన్నారు. కిసాన్ డ్రోన్స్ సిహెచ్సికి సంబంధించి జిల్లాలోని 31 మండలాల్లో 26 గ్రూపులను గుర్తించడం జరిగిందని, ఆయా గ్రూపులకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. కిసాన్ డ్రోన్లకు సంబంధించి రైతుల గ్రూపులను ఎంపిక చేయాలని, జిల్లాలో 35 డ్రోన్లను కేటాయించగా 26 గ్రూపులను ఎంపిక చేయడం జరిగిందని, మిగిలిన గ్రూపులను ఎంపిక చేసి, ఈనెలాఖరు డ్రోన్ల పంపిణీ పూర్తి కావాలని, ఇందులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరగా అందించేలా చూడాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ ఇరువైపుల రైతులు ఉద్యాన పంటలు సాగుచేసేలా చూడాలని, ఇప్పటికి ఎంతమంది రైతులు ఉద్యాన పంటలను సాగు చేశారు అనే వివరాలను అందించాలని, కాలువ ఇరువైపులా మరింతమంది రైతులు ఉద్యాన పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువ గట్లపై టేకు మొక్కల బౌండరీ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడి ఫిరోజ్ ఖాన్, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, ఎడిఎలు, ఏడి రాకేష్, ఏవో బాలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇక్కడ పారెస్టు డిపార్ట్మెంట్ ఉందా?

◆ యథేచ్ఛగా లేటరైట్ తవ్వకాలు◆ చోద్యం చూస్తోన్న అధికార యంత్రాంగం





**మాడుగుల మే 14 నవభూమి :**ఇక్కడ పారెస్టు డిపార్ట్మెంట్ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అదికారులు ఉన్నారా , లేరా ఈ శాఖ మంత్రి నిద్ర పోతున్నారా అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న సూటిగా ప్రశ్నించారు.బుధవారం ఆయన మాట్లాడుతూ నాతవరం మండలం సరుగుడు ప్రాంతంలో ఎర్ర బంగారంగా పేరొందిన కోట్లాది రూపాయలు విలువైన లేటరైట్ మైనింగ్ మాఫియా అడవులను నాశనం చేసేసి ఇష్టానుసారం తవ్వుకు పోతున్నారని తెలిపారు.నర్సీపట్నం కు అధికారి పార్టీకి చెందిన కీలకమైన వ్యక్తి వెనుకుండి తవ్వకాలు చెపట్టడం వల్ల అధికార యంత్రాంగం నోరుమెదపడం లేదన్నారు.అనుమతి పోందినది ఎక్కడ తవ్వకాలు చేపడుతున్నది ఎక్కడ అన్నది అయిన కనీసం అదికారులు చూడటం లేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో తప్పన్నది ఇప్పుడు కరెక్ట్ ఎలా అయ్యిందని ప్రశ్నించారు? లాటరైట్ అక్రమ తవ్వకాలు టిడిపి కూటమికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.మైనింగ్ మాపియాకు ఇప్పుడు టిడిపి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలిస్తోందని తెలిపారు. సుందరకోట పంచాయతీ భమిడి కి లొద్దిలో జర్తా లక్ష్మణరావు అనే గిరిజనేతడు కి అన్ సర్వే నెంబరు భూముల్లో 296.34 ఎకరాల్లో లేటరైట్ తవ్వకాలకు ప్రభుత్వం 2041వ సంవత్సరం వరకు అనుమతులు మంజూరు చేసిందని ఇది పూర్తిగా చట్ట విరుద్ధ మైయిందన్నారు.ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఖనిజ తవ్వకాలకు గిరిజనేతరులకు అవకాశం ఇవ్వడం దుర్మార్గమన్నారు.గిరిజననేతడైన లక్ష్మణరావు ను గిరిజనుడు అని దొంగ ధ్రువ పత్రం అడ్డం పెట్టుకొని మైనింగ్ మాఫియా రంగంలోకి దిగిందన్నారు.పీసా, 1/70 అటవి హక్కుల చట్టాలను ఉల్లంఘించమే కాకుండా కనీసం గ్రామ సభలు అయిన నిర్వహించలేదన్నారు.గత ప్రభుత్వంలో ఉన్న చట్టాలను మార్పులు చేసుకోని ప్రభుత్వం కూడా మారడంతో మైనింగ్ మాఫియా కూడా మారిందని తెలిపారు. ఈ ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో మెలిగే మైనింగ్ వ్యాపారులను తెచ్చుకోని తవ్వకాలు చేస్తున్నారని తెలిపారు. నర్సీపట్నానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారి ప్రధాన సూత్రధారిగా ఉండడంతో రెవెన్యూ, అటవీ శాఖ, గనుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులెవరిలోను లేటరైట్ అక్రమ తవ్వకాలపై చలనం లేకుండా పొయిందని తెలిపారు.లేటరైట్ అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న ప్రాంతం నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఉండడంతో మైనింగ్ వ్యాపారం మరింత సులువయిందన్నారు. అక్రమ రవాణా కాకినాడ జిల్లా రౌతుల పూడి మండలం మీదుగా సాగుతోందని రోజుకు కనీసం రెండు వేల టన్నులకు పైగా లేటరైట్ యంత్రాలతో తవ్వి,భారీ వాహనాల్లో రౌతుల పూడి మండలం మీదుగా పోతుందని తెలిపారు.అక్కడి నుంచి రావికంపాడు రైల్వే స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వేర్వేరు మార్గాల్లో పంపిస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం లేటరైట్ తవ్వుతున్న నాగులకొండ నుంచి లేటరైట్ క్రషింగ్ ప్రదేశం జలదం వరకు అటవీ శాఖ అనుమతుల్లేకుండా చెట్లు నరికి భారీ రహదారి ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న అటవీ శాఖాధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం అన్యాయ మన్నారు.లేటరైట్ తవ్వకాల ఫీజు, హెక్టార్ కు ఏడాదికి రూ.26 వేలు, రాయల్టీ కింద టన్ను ఒక్కంటికీ రూ.150 చొప్పున రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి చెల్లిస్తుండడం జరుగుందని అన్నారు.కోట్లాది రూపాయలు విలువ చేసే లాటరైట్ మైనింగ్ ను కారుచౌకగా కట్ట బెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.అడవులు నాశనం అయిన పోల్యూషన్ ప్రమాదం తీవ్రంగా ఉన్న పారెస్టు , పోల్యూషన్ డిపార్ట్మెంట్ ఆ శాఖ మంత్రి మామ్ముళ్ళు మత్తులో నిద్రపోతున్నారా అని వెంకన్న ప్రశ్నించారు.వెంటనే మైనింగ్ తవ్వకాలు ఆపాలని డిమాండ్ చేసారు.

### రోడ్లపై ఆక్రమణలను

# స్వచ్ఛందంగా తొలగించుకోండి

◆ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ◆ ఖాళీ స్థలం పన్నులను వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్,వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేసిన కమిషనర్



**నెల్లూరు,మే 14,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలన్నింటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ స్థానిక చిల్డ్రన్స్ పార్కు,అపోలో హాస్పిటల్ రోడ్డు పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు.చిల్డ్రన్స్ పార్కులో వసతులను,టికెట్ కౌంటర్ నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు.డివిజన్ పరిధిలోని నూతన భవన నిర్మాణాలను కమిషనర్ పరిశీలించి వాటికి సంబంధించిన కొలతలు వేసి,అనుమతులు, అసెస్మెంట్,ఇంటి పన్నులు తదితర పత్రాలను పరిశీలించారు.డివిజన్ పరిధిలో రోడ్డు మార్గానికి అడ్డంకిగా వేసి ఉన్న భవన నిర్మాణ సామాగ్రిని గమనించిన కమిషనర్,సంబంధిత భవన నిర్మాణ యజమానికి నోటీసులు జారీ చేసి,జరిమానా విధించి,మార్గాన్ని క్లియర్ చేయించాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి నారాయణ సూచనల మేరకు నగరవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రోడ్డు ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టామని తెలిపారు. డ్రైను కాలువల ఆక్రమణలు,ఫుట్ పాత్ ఆక్రమణలను గుర్తించి ఆయా నిర్మాణాలను తొలగిస్తున్నామని తెలిపారు.డివిజన్ పరిధిలో డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, పిచ్చి మొక్కలు,ర్యాంపులు,మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు.భవన నిర్మాణ కొలతలకు,ఇంటి పన్నుకు వ్యత్యాసం ఉండటంతో పాటు ఖాళీ స్థలం పన్నులను వసూలు చేయకపోవడంతో సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.స్థానిక ఎలకసిరి సంఘం ప్రాంతంలో ఎక్కువగా ఉన్న ఖాళీ స్థలాలను పరిశుభ్రం చేసి, వాటిలో నగరపాలక సంస్థ బోర్డులను ఏర్పాటు చేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య,వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు,వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం

**రాజమహేంద్రవరం-(నవభూమి) :**ఎవరు తీసిన గోతిలో వాళ్లే పడతారు.. ప్రస్తుత తరానికి ఈ సామెత అతికినట్టు సరి పోతోంది.. అనువుగా ఉంది కదా అని వినియోగానికి ప్లాస్టిక్ అనే గొయ్యి తవ్వుకున్నారు.. ప్రస్తుతం అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారు.. అలాగని వదల్లేకపోతున్నారు..క్యాన్సర్ వంటి మహమ్మారి చుట్టుముడుతున్నా అదే తీరు.. మార్పు కానరావడంలేదు.. ఒకనాడు జనా వాసంలో ప్లాస్టిక్ వినియోగం లేదు.. క్యాన్సర్ కేసులు లేవు..ప్రస్తుతం వినియోగం పెరిగింది.. టీ తాగే కప్ నుంచి భోజనం చేసే ప్లేట్ వరకూ అంతా ప్లాస్టిక్కే.. దీంతో రకరకాల క్యాన్సర్ కేసు లు జనంపై దాడులు చేస్తున్నాయి.. చిన్న వయ సులోనే ప్రాణాలు తీస్తోంది.. అయినా మన జీవన విధానంలో మార్పురావడంలేదు.. నేను ఆరోగ్యంపై చాలా శ్రద్ధ తీసుకుంటాను..నాకెలా క్యాన్సర్ వచ్చిందనే వాళ్లు ఒకసారి ఆలోచిస్తే అసలు కథ బోధపడుతుంది.. ఇకనైనా మారాల్సిందే.. ప్లాస్టిక్ వదిలేయాల్సిందే.. ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది.ప్రజారోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తోంది. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే ఎన్నో అనర్థాలు కలుగుతాయని ఎన్ని అవగాహన కార్యక్రమాలు సాగుతున్నా ఉత్పత్తిదారులు, వినియోగదారుల్లో మా ర్పు రావడం లేదు. ఇక వాటిని నియంత్రించాల్సిన అధికారులు సైతం చూసీ చూడనట్టుగా వదిలేస్తున్నారు.దీంతో ప్లాస్టిక్ వినియోగం మూ డు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతోంది. ప్లాస్టిక్‌ను స్థానిక సంస్థలు నిషేధించినా.. అమలులో మాత్రం చిత్తశుద్ధి కొరవడింది.

## గోడ కూలి మృతి చెందిన బాధితులకుటుంబాలకు వైఎస్ఆర్సిపి రెండు లక్షల ఆర్థిక సాయం



**అమలాపురం. మే14.( నవభూమి ప్రతినిధి )**ఇటీవల సింహాచలంలో గోడ కూలి మృతి చెందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలానికి చెందినఇద్దరు యువకులు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పి గన్నవరం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు ఛిర్ల జగ్గిరెడ్డి బుధవారం మృతి చెందిన ఇద్దరు బాధితుల కుటుంబానికి లక్షలు చొప్పున రెండు కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు మీకు అండగానే ఉంటాదని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విత్తనాల శేఖర్ ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపర్తి బాలాజీ .జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్. పేరి కామేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి వైస్ ఎంపీపీ మందపాటి కిరణ్ సర్పంచులు. ఎంపిటీసీలు పి గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా వారి వివాహ మహోత్సవంలో వేగేశన



**బాపట్ల - నవభూమి :** కమ్మ కళ్యాణ మండపం లో తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు కుమార్తె వివాహ మహోత్సవం కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొని నూతన వధువరులు జిట్టా సాయి చైతన్య - యెలిశెట్టి నరేంద్ర కుమార్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .


## నూతన వస్త్ర వేడుకలలో వేగేశన నరేంద్ర వర్మ





**బాపట్ల - నవభూమి :** పొన్నూరు సబ్బా ఫంక్షన్ హాల్లో బాపట్ల మండలం భర్తిపూడి గ్రామ సర్పంచ్ ఆచంట అమరేష్ కుమార్తె సంజన నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ , బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## మేదరమెట్ల మార్కెట్ యార్డ్‌లో బుధవారం సంత పరిశీలన



**మేదరమెట్ల, మే 14 (నవభూమి)** :కొరిశపాడు మండలం మేదరమెట్ల మార్కెట్ యార్డ్‌లో బుధవారం జరిగిన సంతను మార్కెట్ యార్డ్ అధికారులు మరియు సెక్రటరీ లక్ష్మీకాంత్, పోలీసులు సంయుక్తంగా పర్యవేక్షించారు. సంతలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు దగ్గరుండి చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సెక్రటరీ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ, సంత సజావుగా సాగేందుకు రైతులు మరియు వ్యాపారస్తులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యాపారస్తులు మరియు ప్రజలు తమ సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని లక్ష్మీకాంత్ హామీ ఇచ్చారు.అంతకుముందు, పోలీసులు సంత వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు, తద్వారా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకున్నారు.

## అన్ని దారుల వైపు చూపు



పిఠాపురం-నవభూమి :రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులు కేటాయిస్తోంది. ఇప్పటికే ఆర్అండ్బీ రహదారులకు రూ.200కోట్లకు పైగా విడుదల చేసింది.. మరో వైపు ఉమ్మడి జిల్లాలోని 39 పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ.73.15 కోట్లు ప్రభుత్వం మం జూరు చేసింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 76.188 కిలోమీటర్ల పొడవునగల 16 రహదారుల అభివృద్ధికి నాబార్డు నిధులు రూ.29.92 కోట్లను విడుదల చేస్తూ జీవో జారీ చేసింది.ఈ మేరకు టెండర్లు పిలవాలని ప్రభు త్వం ఆదేశించింది.వర్షాకాలం నాటికి రాష్ట్రంలో రహదారులపై ఎక్కడ గుంతలు కనబడకూడదని సీఎం చంద్రబాబు అధికారులకు నిర్దిష్టంగా ఆదేశాలిచ్చారు. ఆర్అండ్బీశాఖ తాత్కాలిక, శాశ్వత కార్యాచరణలు సిద్ధం చేసుకుని తదనుగుణంగా పనులు చేపడుతోంది. ఇందు లో భాగంగా ఇప్పటికే రహదారుల మరమ్మతుల పనులు చేపట్టి 75 శాతం వరకూ పూర్తి చేసింది. మిగిలిన పనులు వర్షాలు రాకుండా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కాకినాడకు రూ.13.20 కోట్లుఫ నాబార్డు ఆర్ఐడీఎఫ్ 30వ విడత ద్వారా కాకినాడ జిల్లాలో 37.516 కిలోమీటర్ల పొడవు గల ఆరు రహదారుల అభివృద్ధికి రూ.13.20 కోట్లు మంజూరు చేశారు. తి ప్పరాజుపాలెం-కాజులూరు రోడ్డుకు రూ3.10 కోట్లు, రావికంపాడు-రమణక్కపేట రోడ్డుకు రూ.2 కోట్లు, యండపల్లి జంక్షన్-నాగులాపల్లి-రావివారిపోడు రోడ్డుకు రూ.3.50 కోట్లు,జెడ్.రాగంపేట ఎన్హెచ్ నుంచి నాయకంపల్లి రోడ్డుకు రూ.60లక్షలు,ఏలేశ్వరం-జడ్డంగి లింక్ రో డ్డుకు రూ.కోటి,కట్టమూరు-కాండ్రకోట-జె.తిమ్మాపురం రోడ్డుకు రూ.3 కోట్లు.

## రాష్ట్రంలో భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి



బాపట్ల-నవభూమి : రాష్ట్రంలోభూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన శాఖ అడిషనల్ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి భూముల రీ సర్వే, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల లో భూముల రి సర్వే కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో రెండో విడత భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేసిన గ్రామాల్లో కూడా రి సర్వే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ పోరంబోకు భూములను ఆక్రమించుకొని నివాసముంటున్న వారికి భూములను రెగుల్రైజేషన్ చేయడానికి ప్రభుత్వం జీఓ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన రెగ్యులేషన్ జీవో ప్రకారం ప్రతిపాదనలు తయారుచేసి భూ పరిపాలన శాఖ కార్యాలయం పంపించవలసిందిగా అధికారులను ఆదేశించారు. బాపట్లజిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ జిల్లాలో రేపల్లె డివిజన్ సంబంధించి 100 మంది లబ్ధిదారులు డొంక పోరంబోకు భూములను ఆక్రమించుకుని నివాసాలుఉంటున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నివాస ఏర్పాటు చేసుకున్న వారి వివరాలను పట్టాల మంజూరు నిమిత్తం ప్రతిపాదన తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



బాపట్ల-నవభూమి:ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఆణిముత్యాలుగా ఎదిగారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రశంసించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పరీక్షల్లో ప్రతిభ కనబరచడంతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం వారికి జిల్లా కలెక్టర్ అవార్డులు, పతకాలను ప్రదానం చేశారు. ఉన్నత లక్ష్యాలతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. రేపల్లె ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో వసతి పొందుతూ 973 మార్కులు సాధించిన విద్యార్థి సిహెచ్ బసవయ్యను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సత్కరించారు. కళాశాల వసతి గృహాల కేటగిరీలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడంపై ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి బసవయ్యకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. 90 శాతానికి పైగా మార్కులు సాధించిన మొత్తం ఐదుగురు విద్యార్థులను కలెక్టర్ ప్రశంసించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లో 90 శాతం పైగా మార్కుల సాధించిన ఐదుగురు విద్యార్థులను అభినందించారు. ఇదే స్పూర్తితో ద్వితీయ సంవత్సరంలో మరింత అధికంగా మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటూ పదో తరగతి పరీక్షలు రాసి 85 శాతానికి మించి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. చీరాల ఏ ఎస్ డబ్ల్యూ ఓ పరిధిలోని ఆరు వసతి గృహాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సదరు సహాయ ఎస్సీ సంక్షేమ అధికారి చిన్న సైదారెడ్డిని కలెక్టర్ ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజదెబోరా, పర్యవేక్షకులు ఆంద్ర శ్రీనివాసులు, ఏ ఎస్ డబ్ల్యూఓలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి గాదె



బాపట్ల - నవభూమి : బాపట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి కుమార్తె సాయి చైతన్య నరేంద్ర కుమార్ వివాహ వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త , రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు .

## దయా బాబు ఆదరణ కూడికలో నరేంద్ర వర్మ

బాపట్ల - నవభూమి : బాపట్ల పట్టణంలోని 33వ వార్డు చెంగల్రాయుడు వారి తోటలోని బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు ఆదరణ కూడిక కార్యక్రమంలో పాల్గొని దయా బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వండి

◆ ప్రముఖ కంపెనీలను కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ◆ పుట్టపర్తిలో పలు పర్యాటక ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి, జాయ్ లూక్కాస్ కంపెనీ ప్రతినిధులు






అనంతపురం మే 14 నవభూమి :పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100 వ శత జయంతోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తగిన చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను కోరారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని శిల్పారామం పుడా పరిధిలో ఉన్న పార్కు స్థలాన్ని చిత్రావతి పరివాహక ప్రాంతం ఆంజనేయస్వామి విగ్రహం, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , సామకోటి ఆదినారాయణ,ప్రముఖ జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్, రోబిన్ ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,ప్రభుత్వ అధికారులు, పర్యాటక అధికారి నర్సయ్య ,స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులతో పాటు పరిశీలించారు.పుట్టపర్తి చిత్రావతి ప్రాంతాన్ని సుందరీకరణ అభివృద్ధి పనులకు కార్పొరేట్ సోషియల్ రెస్పాన్స్ బ్యూలిటి నిధులతో అభివృద్ధి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జాయ్ లూకాస్ జ్యువెలరీ ప్రతినిధులను కోరారు. అదే విధంగా పుడా పరిధిలో ఉన్న 14 పార్కుల అభివృద్ధికి తగిన తోడ్పాటు నివ్వాలనీ విన్నవించారు. పుట్టపర్తి శిల్పారామంలో తగిన మౌలిక వసతుల కల్పనకు తగిన అభివృద్ధికి సహకారం ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు జాయ్ లూకాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్ , రిబిన్ తో కలసి అభివృద్ధి పనులపై చర్చించారు. తమ కంపెనీ ద్వారా పుట్టపర్తి పర్యాటక రంగ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తామని ఆ కంపెనీ ప్రతినిధులు జాయ్ లుక్కాస్ , రిబిన్ లు తెలిపారు. సత్య సాయి బాబా ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు.అనంతరం ప్రముఖ జాయ్ లూకాస్ జ్యూవెలరీ కంపెనీ ప్రతినిధులను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సత్యసాయి బాబా చిత్ర పటాన్ని బహుకరించి వారిని శాలువాతో సత్కరించారు.

## విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని,

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

◆ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్◆ పబ్లిక్ హెల్త్ విభాగం,వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్






నెల్లూరు,మే 14,(నవభూమి)::నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో కష్టపడి పని చేసే పారిశుధ్య కార్మికులను గుర్తించి డివిజనుకు ఒకరి చొప్పున ప్రతి నెల 3 వ శనివారం నాడు జరిగే "స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా" కార్యక్రమంలో స్వచ్ఛ అవార్డు రూపంలో నగదు ప్రోత్సాహకాలను అందజేయాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం,వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వసూలు చేసే జరిమానాల నుంచి ప్రోత్సాహకాలను అందజేయాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాబోయే శనివారం నాడు "బీట్ ది హీట్" అంశంలో భాగంగా నగర వ్యాప్తంగా వీలున్న అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించనున్నామని కమిషనర్ తెలిపారు.పారిశుధ్య కార్మికులు విధుల హాజరును సంభంధిత శానిటేషన్ అధికారులు,వార్డు సచివాలయం శానిటేషన్ కార్యదర్శి, మేస్త్రీలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్మికుల మస్టర్ హాజరును పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీలించాలని,విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి నారాయణ సూచనల మేరకు డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు,పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు.అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు,పిచ్చి మొక్కలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు.గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్ ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, వాటి పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు.రోడ్లపై నిరూపయోగంగా ఉన్న కేబుల్ వైర్లు, వ్యర్థాలు, భవన నిర్మాణ సామాగ్రి, వాడకంలో లేని వాహనాలను తొలగించేందుకు ప్రతిరోజూ చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.దోమల నివారణ కోసం చేపడుతున్న ఫాగింగ్ ప్రక్రియలో శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలోని ఫాగింగ్ మిషన్ మరమ్మతులకు గురైతే సమీప సచివాలయం నుంచి మిషన్ను తీసుకుని, సమయానుకూలంగా వినియోగించుకుంటూ క్రమం తప్పకుండా అన్ని డివిజన్లలో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు,డి.ఈ రహంతు జానీ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య,వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్,శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు,వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు,మేస్త్రీలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి చొరవతో మార్టూరులో

# ఆయిల్ ఫామ్ సాగుకు గ్రీన్ సిగ్నల్

◆ ఉద్యాన రైతులకు అధునాతన సాగుపై ప్రత్యేక దృష్టి◆ రైతులకు ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కలు, పెట్టుబడి సాయం
◆ ఏలూరి కృషితో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ అనుమతి◆ ఆనందం వ్యక్తం చేస్తున్న మార్టూరు రైతులు





మార్టూరు, మే 14 (నవభూమి) ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గంలోని మార్టూరు మండల ఉద్యాన రైతులు లాభదాయకమైన నూతన సాగు విధానాలను అవలంబించేలా విశేష కృషి చేస్తున్నారు. ఆయన ప్రత్యేక చొరవతో మార్టూరు మండలంలో పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు 250 హెక్టార్లలో పామాయిల్ సాగుకు ఉద్యాన శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పథకం కింద, మొదటి దశలో సాగు చేసే 250 ఎకరాలకు అవసరమైన ఆయిల్ ఫామ్ మొక్కలను అజంతా సోయా సీడ్స్ లిమిటెడ్ ఉచితంగా సరఫరా చేయనుంది. ఒక్కో హెక్టార్కు దాదాపు రూ. 20 వేల విలువ చేసే 150 మొక్కలను రైతులకు అందజేయనున్నారు. అంతేకాకుండా, సాగు ప్రారంభించిన నాటి నుండి నాలుగేళ్ల పాటు, ప్రతి సంవత్సరం హెక్టార్కు రూ. 5,250 చొప్పున నిర్వహణ ఖర్చుల కోసం పెట్టుబడి సాయం కూడా అందించనుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా నిధులను సమకూర్చనుంది.వ్యవసాయ రంగంపై ఎమ్మెల్యే ఏలూరికి ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో, మార్టూరు మరియు బల్లికురవ మండలాల్లోని ఉద్యాన రైతులను ఆధునిక సాగు పద్ధతుల వైపు ప్రోత్సహించడానికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, ఆయన స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడంతో, ఉద్యాన శాఖ ద్వారా ఈ ప్రాంతం ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమైనదిగా గుర్తించబడింది.ముఖ్యంగా, విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేసే రైతులకు మొక్కల కొనుగోలు కోసం నూరు శాతం రాయితీ కింద రూ. 29 వేలు అందించనున్నారు. ఇప్పటికే మార్టూరు మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి ఫలితం:రైతులు అధిక లాభాలు పొందాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతరం వినూత్న ఆలోచనలు చేస్తున్నారు. రైతులను కొత్త సాగు విధానాల వైపు నడిపించేందుకు వారికి అవగాహన కల్పిస్తున్నారు. గతంలో బొప్పాయి సాగును ప్రోత్సహించి, రైతులందరూ లాభాలు పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. తాజాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కలిసి మార్టూరు మరియు బల్లికురవ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు వ్యవసాయ శాఖకు పలుమార్లు విజ్ఞాపన లేఖలు కూడా రాశారు. ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషి ఫలితంగానే, మార్టూరు మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరికి రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సన్నువారి పల్లి గ్రామంలో టిడిపి సభ్యత కార్డులు పంపిణీ

**కార్యకర్తలకు టిడిపి సభ్యత కార్డులు కొండంత అండ**

**సన్నువారిపల్లి టిడిపి యువ నాయకుడు గుమ్మ రవీంద్ర రెడ్డి**





మర్రిపాడు -నవభూమి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్దన్ నాయుడు సమక్షంలో సన్నువారిపల్లి గ్రామం లో టిడిపి యువ నాయకుడు గుమ్మ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలకు సభ్యత కార్డులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడ కూడా టిడిపి కార్యకర్తలకు సభ్యత కార్డులు ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేదని కానీ మన నాయకుడు అమరావతి సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడికి దక్కుతుందని ఆయన అన్నారు అంతేకాకుండా టిడిపి కార్యకర్తలకు అండగా ఉండాలని ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చినందుకు మా గ్రామం తరపు నుండి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా మండల పరిధిలోని సాగునీరు లేక పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఈ వలసలకి అడ్డుకట్ట వేయాలంటే సోమశిల హై లెవెల్ కెనాల్ ఆగిపోయిన పనులు ఆనం చొరవ తీసుకొని పునః ప్రారంభించి మనం సాగునీరు ఇవ్వగలిగితే కొంతమేరైనా వలసలకి అంటుకట్ట వేయించని ఈ సందర్భంగా కొన్ని ఆడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాగం సుబ్బారెడ్డి, గుమ్మ సుబ్బారెడ్డి, దుద్దుగుంట కుమారి, చాగం సుగుణ టిడిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానేపల్లి శివాయలంకలలో మట్టి తవ్వకాలు లారీలు..జెసిబిలు సీజ్






అమలాపురం. మే 15(.నవభూమి. ప్రతినిధి) అంబేద్కర్ కోనసీమ జిల్లా .పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం మండలం మానేపల్లి శివాయలంక లోఅక్రమంగా రేత్రి పగలు కాకుండా యదేచ్ఛగా లంక మట్టిని భారీగా జెసిబి లు తో తవ్వి పది లారీలు తో అక్రమ మట్టిని తరలిస్తున్నారు అక్రమంగా మట్టిని తరలిం సుకు పోతున్నారు రు గతంలో ఇక్కడే వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఈ లంకను గుల్ల చేశారు. అదే పందాలో ఈ కూటమి ప్రభుత్వంలో భారీగా మట్టిని తరలిస్తున్నారు ఈ మట్టిని నేషనల్ హైవే కి రియల్ ఎస్టేట్ లేఔట్లకు గృహ నిర్మాణాలకు. ఇటుక బట్టీలకు యదేచుగా తరలిస్తున్నారు దీనిపై లంకవాసులు కొంతమంది ఈ మట్టినిలా తరలిస్తుంటే ఏటి గట్లు కృంగిపోయి రహదారులు విడిపోయి ఇలాగే మట్టిని తరలిస్తే వరదలు సమయంలో ఏటుగట్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని మేము ఎలాగ బ్రతకమని సంబంధిత రెవిన్యూ విఆర్ఓ ఆర్ ఐ డిప్యూటీ తాసిల్దార్ తహసిల్దార్ అధికారులకు ఫిర్యాదు చేసిన చూచి చూడనట్లు పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోయారు అక్రమంగా మట్టిని తరలిస్తున్న మానేపల్లి శివాయలంక లో మట్టిని తరలిస్తున్నట్లు సమాచారాన్ని తెలుసుకొని బుధవారం పి గన్నవరం తాసిల్దార్ పి శ్రీ పల్లవి. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి. గంగా . విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ నాగన్న .భూగర్భను సేక రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత .టెక్నికల్ అసిస్టెంట్ రెహమాన్ అలీ. సంయుక్తంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు లారీలను మరో రెండు మట్టి తవ్వకాలు నిర్వహించే టాటా హిటాచి జెసిబి వాహనాలను చీజ్ చేసినట్లు జిల్లా భూగర్భను శాఖ సహాయ సంచాలకులు ఎల్ వంశీధర్ తెలిపారు. ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టే వారిపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరించడంతోపాటు అక్రమ మైనింగ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు..

## రాత్రి వేళల్లో గస్తీ పెంచండి

రాజమహేంద్రవరం-(నవభూమి): క్రైం టీంలు, స్పెషల్ పార్టీ పోలీసులు అప్ర మత్తంగా ఉండాలని..ముఖ్యంగా రాత్రి వేళల్లో నేరాలను అరికట్టడానికి గస్తీ పెంచాలని ఎస్పీ డి.నరసింహ కిశోర్ ఆదేశించారు. జిల్లా పోలీ స్ కార్యాలయంలో మంగళవారం ఆస్తి నేరా లపై సమీక్షించారు. రాత్రి సమయాల్లో అను మానాస్పదంగా సంచరించే వ్యక్తులను ప్రశ్నిం చడంతో పాటు ఫింగర్ ప్రింట్ డివైజెస్, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ల ద్వారా వివరాలను పరి శీలించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై పోలీసులకు సమాచారం ఇవ్వ డంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తుల నేరాల్లోని పాత నేరస్తులు,జైలు నుంచి విడుదల వుతున్న వాళ్లపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

నేరాలు జరిగే అవకాశం ఉన్న నిర్మానుష్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ డం తో పాటు రాత్రి వేళల్లో ప్రత్యేక గస్తీ నిర్వ హించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీలతో పాటు అసాంఘిక వ్యక్తులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా పటిష్టం చేయా లన్నారు.డ్రోన్ కెమెరాల వ్యవస్థ వినియో గిం చి నేరస్తులపై దృష్టి పెట్టాలన్నారు.కార్య క్ర మంలో డీఎస్పీలు, సీఐలు,ఎస్ఐలు, క్రైం, స్పె షల్ పార్టీ విభాగాల పోలీసులు పాల్గొన్నారు.




# సస్పెండై హైకోర్టు స్టేతో కొనసాగుతున్న ఓ కార్యదర్శి

**ఏలూరు-నవభూమి:**జిల్లాలోని కొన్ని సొసైటీల్లో అక్రమాలు జరిగినట్లు డివిజనల్ సహకార అధికారి ప్రాథమిక విచారణలో గుర్తించడంతో సహకార చట్టంలోని కీలకమైన 51 విచారణకు ఉత్తర్వులు వచ్చినా వాటిని ఎలాగోలా ఆపేస్తున్నారు. హైకోర్టులో కేసులు వేయించి మధ్యలోనే విచారణలు ఆపేలా చేస్తున్నారు. దీంతో కోట్ల రికవరీలు చేయలేక అధికారులు చతికిలపడుతున్నారు. ఎక్కువగా వైసీపీ ప్రభుత్వం హయాంలోనే ఆనాటి పాలకుల అండతో సెక్ర టరీలు చేతివాటం ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ అ?ధ్యక్షతన డీసీవో, డీసీసీబీ సీఈవో, ఇతర సభ్యులతో కూడిన టీమ్‌లు ప్రతీ మూడు నెలలుకొకమారు అక్రమాలపై సమీక్షించాల్సి ఉన్నప్పటికీ గత 11 నెలలు కాలంలో ఎక్కడా ఆ దాఖ ల్లాలు లేవు. తాజాగా పాలక వర్గాలు కొలువు తీరనున్న నేపథ్యంలో రూ.100 కోట్ల పైబడి నష్టాల్లో ఉన్న డీసీసీ బీని గట్టెక్కించడానికి వారికి సవాళ్లు ఎదు రు కానున్నాయి.చింతలపూడి సొసైటీలో 25 ఏళ్లు పైబడి కాలం నుంచి పనిచేస్తున్న ఒక సెక్రటరీ రూ.18 కోట్ల పైబడి అక్రమాలకు తీర తీశారు. బినామీల పేరిట రుణాలు ఇచ్చినట్టు సృష్టించి సొంతంగా భూములు కొనుక్కున్నట్లు ఆరోపణలున్నాయి. సొసైటీల ప్రెసిడెంట్లను గుప్పెట్లో పెట్టుకుని నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు తెలుస్తోంది. అప్పటి డీసీవో ప్రవీణ్ 51 విచారణకు ఆదేశించినా ఆపై ఏ విధమైన చర్యలు లేవు. కొంత మొత్తాలను ఇటీవల కట్టి.. హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని ఆర్నెళ్ల కాలానికి అక్కడే కొనసాగుతుండడం విశేషం. కొద్ది కాలంలో రిటైర్ కానున్నారు. ఆ తర్వాత ఆయనపై ఏ విధమైన ప్రత్యక్ష చర్యలు తీసుకోవడానికి వీలుండదని సమాచారం. శాఖపరంగా అతని, కుటుంబీకులకు సంబంధించిన 70 ఎకరాల పైబడి ఆస్తులను జప్తు చేశారు.

## సీఎఫ్ఎంఎస్..పంచాయితీ!

**రాజమహేంద్రవరం-నవభూమి::**రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలో పది గ్రామాల సీఎఫ్ఎంఎస్ పంచాయితీ కలెక్టర్ దృష్టికి వెళ్లింది. గ్రామాల్లో ఎలాంటి ఖర్చులు చేపట్టినా బిల్లు లన్నీ సీఎఫ్ఎంఎస్ ద్వారానే జరుగుతాయి. ప్రతి బిల్లు సీఎఫ్ఎంఎస్‌లో నమోదు చేసిన తరు వాత సంబంధిత అధికారి వేలిముద్ర వేసిన మీదట చెల్లింపులు జరుగుతాయి. ఆయా గ్రా మాల, మండలాల డీడీవో అ?ధికారికే తంబ్ వేసే అధికారం ఉంటుంది. రూరల్ మండల పరిధి లో గల 10 గ్రామాలకు ప్రత్యేకాధికారి నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ కావడంతో ఆయనే తంబ్ వేయాల్సి ఉంటుంది. మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు నెలవారీ జీతాలు, కార్యాలయాల నిర్వహణ, అ?భివృద్ధి పనుల నిమిత్తం చేసిన ఖర్చులకు సంబంధించి కమిషనర్ వద్దకు వెళుతుంటే తంబ్ పని చేయడం లేదు. దీంతో మరలా పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి మార్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఎం దుకంటే డిజిటల్ సైన్‌లో ఎలాంటి మార్పులు చేయాలన్నా ఎంపీడీవో సెల్ నెంబరుకు ఒటీపి వస్తుంది. ఆ నెంబరు నమోదు చేస్తేనే మార్పు జరుగుతుంది. సుమారు 6 నెలలుగా ఇదే తం తు కొనసాగుతుంది.ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శులు కమీషనర్‌కు ఫిర్యాదు చేసారో లేక, ఆయన పరిశీలనలో తేలిందో తెలియదు గాని వ్యవహారం జిల్లా కలెక్టర్‌కు కమిషనర్ తెలియ జేసినట్టు సమాచారం. దీనిపై మండల పరిధి లోని కొందరు కార్యదర్శులు, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది, అధికారిని పిలిపించి కలెక్టర్, కమిషనర్లు నేరుగా ఆరాతీసినట్టు తెలి సింది. ఒక అధికారికి డీడీవోగా బాధ్యతలు అప్పగించిన తరువాత ఆ అధికారి బదిలీ అయి నపుడో.. లేక మరొక అధికారికి బాధ్యతలు అప్ప గించినప్పుడు మాత్రమే డిజిటల్ సైన్(తంబ్) మార్చాలి. అలాంటిది ఒక ఐఏఎస్ అధికారి ప్రత్యేకాధికారిగా ఉన్న గ్రామాలకు సంబంధించి తరచు రూరల్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తంబ్ మార్చడాన్ని కలెక్టర్, కమి షనర్‌లు సీరియస్‌గా తీసుకున్నారు.దీనిపై ట్రె జరీ అధికారుల నుంచి నివేదిక తీసుకున్నారు.


## గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్



**ఏలూరు-నవభూమి :**జిల్లాలో వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యుత్‌శాఖాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా విద్యుత్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. పునరుద్ధరించబడు పంపిణీ రంగ పథకం (ఆర్‌డీఎస్ ఎస్) కింద వ్యవసాయ, వ్యవసాయేతర ఫీడర్ల విభజన, ఓవర్ లోడు ఫీడర్ల విభజన, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తదితర అంశాలపై విద్యుత్‌శాఖాధికారులతో సమీక్షించారు. వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలన్నారు. ఆర్‌డీఎస్ఎస్ కింద రూ.176 కోట్ల వ్యయంతో వ్యవసాయ ఫీడర్ల నుంచి వ్యవసాయేతర సర్వీసులను వేరుచేసే ఫీడర్ల విభజన కార్యక్రమాలు, అదే విధంగా రూ.66.51 కోట్ల వ్యయంతో ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన పను లను డిసెంబరులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశిం చుకోవాలన్నారు. హెచ్‌టీ, ఎల్‌టీ, వ్యవసాయ సర్వీసులు, అధిక సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు, ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తమ ప్రాంతం లో చేపట్టిన 11 సబ్‌స్టేషన్ నిర్మణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఆర్‌డీఎస్ఎస్ కింద కేటాయించిన పనులు తమ నియోజకవర్గంలో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ఈ సాల్మన్‌రాజు, ఈఈలు రాధాకృష్ణ, అంబేద్కర్, శశిధర్, ఖాన్, డీఈ, ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనం లేదు.. అద్దెకు ఎవరూ ఇవ్వరు!

**భీమవరం-నవభూమి :**పేరుకే విశ్వవిద్యాలయం.. కనీసం తరగతులు నిర్వహించే పరిస్థితి లేదు. భవనాలు, కార్యాలయం, తరగతి గదులే కాదు.. ఆక్వా విద్యకు కీలకమైన ప్రయోగశాలల ఆచూకీ కూడా లేదు. పిల్ల పెంపకం నుంచి, చేప, రొయ్యల సాగు, వ్యాధుల నిర్ధారణ, నివారణ వంటి చర్యలకు ప్రయోగాత్మక బోధన చేపట్టాలి. కానీ విద్యార్థులు తరగతి గదులకే పరిమిత మవుతున్నారు. తుఫాను భవనంలో ఉన్న చిన్న చిన్న ల్యాబ్‌లనే వినియోగించుకుంటున్నారు. పది రోజుల పాటు ఉండి కృషి విజ్ఞాన కేంద్రం లో మత్స్య పరిశోధన స్థానాలను సందర్శిస్తు న్నారు. పది రోజుల కోసం విద్యార్థులకు ఉచిత బస్సును ఏర్పాటు చేస్తున్నారు. వాస్తవానికి ఆక్వా విశ్వవిద్యాలయానికి ప్రత్యేక బస్సును సమ కూర్చాలి. అవసరమైనప్పుడు విద్యార్థులు మత్స్య పరిశోధనా కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే నాణ్యమైన విద్యతో నిపుణులుగా విద్యార్థులు బయటకు వస్తారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌లకు నరసాపురం కళాశాలలో ప్రవేశాలు కల్పించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియడంతో వేసవి సెలవుల తర్వాత మరో బ్యాచ్ రానుంది. ఇప్పటి వరకు మూడు బ్యాచ్‌లకు 40 మంది చొప్పున విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు.హాస్టల్ వసతి లేక ఇబ్బందులువిశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినప్పుడు అనుబంధంగా హాస్టల్ కూడా ఏర్పాటు చేయాలి. కనీసం తాత్కాలిక భవనాల్లోనైనా హాస్టల్స్ ఏర్పాటు చేయాలి. తరగతులకు దిక్కులేనప్పుడు హాస్టల్ ఏర్పాటు అత్యాశగానే కనిపిస్తుంది. విద్యార్థుల హాస్టల్ కోసం ప్రైవేటు భవనాల కోసం నరసాపురంలో ప్రయత్నించినా లభ్యం కాకపోవడంతో ప్రైవేటు పీజీ హాస్టల్స్‌లో పలు వురు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం హాస్టల్ వసతి సమకూర్చాలి. గత ప్రభుత్వం ఇవేమీ చూడకుండానే విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించేసింది.



### పార్టీ కోసం కష్టపడ్డ

# ఏ కార్యకర్తను అధిష్టానం మర్చిపోదు

◆ కార్యకర్తల కోసమే నారా లోకేష్ అనంతపురం జిల్లాకు వస్తున్నారు

◆ ఈ పర్యటనను విజయవంతం చేద్దాం..అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు





**అనంత పురం మే 14 నవ భూమి :**పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను, అలాగే ఇబ్బందులు పడ్డవారిని పార్టీ ఎప్పటికీ మర్చిపోదని వారి కోసమే మంత్రి నారా లోకేష్ మూడు రోజులు పాటు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 16వ తేదీన నారా లోకేష్ నిర్వహించబోయే కార్యకర్తలకు సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు తో పాటు పలువురు టిడిపి కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశానికి కార్యకర్తలు ఎంతమంది వస్తారు ఇక్కడ ఎలాంటి ఏర్పాట్లు ఉండాలన్న అంశాల గురించి నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అనేకమంది కార్యకర్తలు కేసులు ఎదుర్కున్నారని అలాగే వివిధ రూపాల్లో ఇబ్బందులు పడ్డారని..వారిని పార్టీ ఎప్పటికీ మర్చిపోదన్నారు. వారిని కలవడానికి మంత్రి నారా లోకేష్ జిల్లాకు వస్తున్నారని తెలిపారు. మొదటి రోజు గుంతకల్లు నియోజకవర్గంలో పర్యటన ఉంటుందని.. తర్వాత రోజు కూడా గుంతకల్లు లో బేతపల్లిలో రెన్యూ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. అదే రోజు అనంతపురంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహానికి హాజరవుతారని ఆ తర్వాత సాయంత్రం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం ఉంటుందని వివరించారు. మరుసటి రోజు జేఎన్టీయూ స్నాతకోత్సవంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆరోజు అర్బన్ నియోజకవర్గ పరిధిలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను మంత్రి నారా లోకేష్ కలుస్తారని వారికి గుర్తింపుగా ఒక శ్వేత పత్రం కూడా అందజేస్తారని అన్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గుంతకల్లు, అనంతపురం నియోజకవర్గాల్లో ఆయన పర్యటన ఉంటుందన్నారు. మూడు రోజులపాటు ఆయన కార్యకర్తల కోసమే సమయాన్ని వెచ్చిస్తున్నారని వెంకట శివుడు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభ్యర్థి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయు వెంకట నారాయణ, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వడ్డే హరి, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పార్టీకి పనిచేయండి

◆పార్టీకి పనిచేయకపోతే పదవులకు దూరం పెడతాం ◆ఇకపై టీడీపీకి పనిచేసిన వారికే గుర్తింపు

◆టీడీపీలో వర్గాలకు తావు లేవు అందరూ టీడీపీ కుటుంబ సభ్యులమే



**అనంత పురం మే 14 నవభూమి :**తెలుగుదేశం పార్టీకి ఎంతో బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి కొత్తచెరువు మండల టిడిపి నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీకి పనిచేయని పదవులకు దూరంగా పెడతామని తెలిపారు. పార్టీకికష్టపడిన కార్యకర్తలకే తగిన గుర్తింపుని ఇస్తామన్నారు. టిడిపిలో గ్రూపు రాజకీయాలకు తావు లేదని మనమంతా టిడిపి కుటుంబ సభ్యులమేనని పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా కూర్చొని సమస్యను పరిష్కరించుకుందామని తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపికి వచ్చిన మెజార్టీ పై పంచాయతీల వారీగా పోలింగ్ బూత్ లో వచ్చిన ఓట్ల సంఖ్యను కార్యకర్తల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన అభివృద్ధి పనులు నియోజకవర్గంలో అప్పటి మంత్రి పల్లె రఘునాథరెడ్డి గారు చేసిన సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. కుటుంబ సభ్యులను సైతం పక్కనపెట్టి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అహర్నిశలు సేవ చేస్తున్నారని అలాంటి నాయకుడిని, టిడిపిని 2019లో గెలిపించుకోలేకపోయారని కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కరోనా సమయంలో కూడా నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళంటూ ప్రజల వద్దకు వెళ్లి నిత్యవసర సరుకులు కూరగాయలు వంటివి పంపిణీ చేసి ప్రజలను ఆదుకున్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. 30 ఏళ్లుగా పల్లె కుటుంబాన్ని ఆదరిస్తున్న ఈ నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అయితే తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించే తసక్తే లేదని హెచ్చరించారు భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికే పైన గుర్తింపుని ఇస్తామని తెలిపారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో నచ్చలేని వ్యక్తిగా ప్రజలకు సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలివేషన్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ కి తీవ్ర నష్టం కలిగిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు శ్రీనివాసులు రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, ఎల్ఐసి నర్సింహులు, టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం శంకుస్థాపనాలకే పరిమితమైంది

◆ ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాకనే నిధులు వస్తున్నాయి ◆ 13వ డివిజన్ లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంత పురం మే 14 నవభూమి :** గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే జరిగాయని ఎక్కడా నిధులు విడుదల కాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే నిధులు వస్తున్నాయని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 13వ డివిజన్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 41 లక్షలతో ఇక్కడ 750 మీటర్ల డ్రైనేజీలు, 170 మీటర్ల సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చాలా రోజులుగా ఈ పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు కానీ నిధులు విడుదల చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మున్సిపల్ గ్రాంట్లతో ఈ పనులు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 30 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు అనంతపురంలో జరిగాయని రానున్న రెండు నెలల్లో అవి పూర్తవుతాయన్నారు. 30 కోట్ల రూపాయల పనులకు కూడా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్పెషల్ గ్రాండ్ నిధులు తీసుకొచ్చి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్డు పనులను కూడా తమ పూర్తి చేశామని వివరించారు. డ్రైనేజీ సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తున్నామన్నారు. మరోవైపు మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్ లాలెప్ప, మాజీ కార్పొరేటర్ రాజారావు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వేలో అక్రమాలపై అన్నదాతల ఆందోళన

**కొత్తూరు-నవభూమి :** కర్లెమ్మ రెవెన్యూ పరిధిలో గతంలో జరిగిన భూసర్వే అక్రమాలను సరిదిద్ది, రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దారు కార్యాల యాన్ని రైతులు ముట్టడించారు. తమ సమస్యలను తహసీల్దారు బాల కృష్ణకు విన్నవించారు. గ్రామంలో సుమారు 350 మంది రైతుల భూములను ఇతరుల పేర్లతో నమోదు చేసి సర్వే అధికారులు తప్పిదాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై గత పది నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ గ్రామంలో కనీసం సెంటు భూమిలేని వ్యక్తులకు భూమి ఉన్నట్లు జాయింట్ ఖాతాలు చూపి.. సర్వేలో భూములు ఉన్నట్లు నమోదు చేసి తగాదాలకు కారణంగా నిలుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను కూడా ఇతరుల పేరుతో నమోదు చేసి రైతుల్లో గందరగోళం సృష్టించారని వివరించారు. నెలరోజుల్లో సమస్యను పరిష్కరిస్తాని ఇటీవల టెక్కలి ఆర్డీఓ రైతులకు హామీ ఇచ్చి రెండు నెలలు దాటుతున్నా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. తమ పేరున ఉన్న భూములకు ఇతరుల పేరుతో నమోదు చేయటం వల్ల బ్యాంకు రుణాలు రెన్యువల్ చేయడానికి, ప్రభుత్వ పథకాలు అందుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.

## వింజరం ఫారెస్ట్ బీట్‌లో వందలాది ఎకరాల్లో అటవీ ప్రాంతం నరికివేత

**కుక్కునూరు-నవభూమి :**దట్టమైన ఆకుపచ్చని తివాచీల పరుచుకున్న అమరవరం అటవీ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని చూస్తే ఒకప్పుడు ఆనందం వెల్లివిరిసేది. ఒకప్పటి వంద ఏళ్లనాటి వృక్షాలు పక్షుల కిలకిలరావాలు, వన్యప్రాణుల అడుగులు చప్పుడు వినిపించేది. స్వచ్ఛమైన గాలి వీచేది. కానీ ఇప్పుడు భయానకమైన పరిస్థి తులు ఎదురవుతున్నాయి. మను షుల అత్యాశ, స్వార్థం అడవి తల్లి గుండెను చీల్చుతోంది. వందలాది ఎకరాల్లో పచ్చని సంపద కళ్ల ముందే నాశనం అవుతోంది. వందల ఏళ్ల నాటి మహావృక్షాలు ఇప్పుడు మొండి దుంగలుగా మిగిలిపోతున్నాయి. ఈ విధ్వంసం ఇలాగే కొనసాగితే అమరవరం అటవీరేంజ్ అడవి కేవలం ఓ జ్ఞాపకంగా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది.కుక్కునూరు మండలం అటవీ రేంజ్ పరిధిలో వింజరం బీట్‌లో ఎకరం కాదు రెండేకరాలు కాదు వందలాది ఎకరాల అడవిని యథేచ్ఛగా నరికేస్తున్నారు. అడవు లను కాపాడడానికి ఓ అధికారి, కింది స్థాయి సిబ్బంది ఉన్నప్పటికీ మమ్మల్ని అడిగేది ఎవరూ.. ఆపేదెవరు అనే ధైర్యంతో చెట్లు నరికివేస్తూ పోడు సాగుకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ క్రమంలో వందల ఏళ్ల నాటి భారీ వృక్షాలు నేలకొరుగుతున్నాయి. ఆపై మంటపెట్టి ఆ చెట్లను కాల్చివేస్తున్నారు. వలస ఆదివాసీలతో ఇప్పటికే వేలాది ఎకరాల్లో అడవి ధ్వంసమైంది. ఇప్పుడు స్థానిక గిరిజన, గిరిజనేతరుల చూపు అడవిపై పడింది. రిజర్వ్ అటవీ ప్రాంతాన్ని కూడా అధికారులు కాపాడలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇంత భారీఎత్తున అడవులు విధ్వంసం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో అటవీ సిబ్బంది అడ్డుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అడవి అంతా నాశనం అయ్యాక అధికారులు వచ్చి విచారణ చేపడితే ఏం ప్రయోజనమని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగానే సర్వేలు జరుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అమరవరం అటవీ రేంజ్ పరిధిలోని వింజరం, భువనగిరి, అల్లిగూడెం తదితర ప్రాంతాల్లో అటవీప్రాంతాన్ని ఆక్రమించి నర్సరీలు ఏర్పాటు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ముందస్తు చర్యలు తీసుకుంటేనే అటవీ విధ్వంసం ఆగుతుందన్న అభిప్రాయాన్ని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తగా.. మరింత చేరువగా..

**ఏలూరు-నవభూమి :**ప్రభుత్వ పాఠశాలలను పునర్వ్యవస్థీకరిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు మంగళవారం విడుదల చేసిన జీవోలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తొమ్మిది రకాల బడులు వచ్చే విద్యా సంవత్స రం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పుడున్న 2,921 పాఠశాలల్లో ఏ ఒక్కటీ మూసేయకుండానే అన్నింటినీ కొనసాగిస్తూ కొత్త బడులను ప్రారంభిస్తుండడం విశేషం. విద్యాహక్కు చట్టం నిబంధనలకు లోబడి నూతన పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు గత కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదస్సులు, విస్తృత చర్చలు, సమావేశాలు, కూడికలు, తీసివేతల కసరత్తు తర్వాతే నూతన పాఠ శాలలపై నిర్ణయానికి వచ్చారు. దీని కనుగుణంగానే పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రామా ణికంగా తీసుకుని కొత్త బడులకు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులను హేతుబద్ధీకరణ విధానం ద్వారా సర్దుబాటుచేసే ప్రక్రియను దాదాపు ఓ కొలిక్కి తెచ్చేందుకు జిల్లా విద్యాశాఖ ముమ్మర కసరత్తుచేస్తోంది. కొత్త బడుల ఉత్తర్వులపై డీఈవో వెంకటలక్ష్మమ్మ మంగళవారం రాత్రి వివరణ ఇస్తూ ‘ నూతన బడులకు ఉపాధ్యాయుల సర్దుబాటు మరో రెండురోజుల్లో పూర్తవుతుంది. మొత్తంమీద టీచర్ల బదిలీల షెడ్యూలు విడుదలయ్యే నాటికి పాఠశాలల వారీగా సర్దుబాటు పూర్తిచేస్తాం.’ అని వివరించారు. తొమ్మిది రకాల బడుల స్వరూపమిలా..శాటిలైట్ ఫౌండేషనల్ స్కూలు.. పూర్వ ప్రాథమిక విద్య పీపీ%-%1, పీపీ%-%2 (ఎల్‌కేజీ, యూకేజీ) బోధి స్తారు. ప్రస్తుతమున్న ప్రాథమిక పాఠశాలకు ఒక కిలోమీటరు దూరంలోపు ఇవి ఏర్పాటవుతాయి. అంగన్‌వాడీ వర్కర్లు బోధిస్తారు. ఉమ్మడి జిల్లాలో పూర్వ ప్రాథమికవిద్య పాఠశాలల సంఖ్యను మహి ళాభివృద్ధి, శిశు సంక్షేమ సంస్థ నిర్ధారించాల్సిఉంది.ఫౌండేషనల్ స్కూలు.. పీపీ%-%1, పీపీ%-%2తోపాటు ఒకటో తరగతి, రెండో తరగతి బోధిస్తారు. ఉపాధ్యా య, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ 1:30 నిష్పత్తికి ఒక ఎస్జీటీ.. 31:60 నిష్పత్తికి ఇద్దరు ఎస్జీటీలు ఉంటారు. పూర్వ ప్రాథమికవిద్య తరగతులకు అంగన్‌వాడీ వర్కర్లే బోధిస్తారు. ఉమ్మడి జిల్లాలో ఇవి గడచిన విద్యాసంవత్సరం (2024%-%25)లో 164ఉండగా, వచ్చే జూన్‌నుంచి ప్రారంభమయ్యే 2025%-%26 విద్యాసంవత్సరంలో మరింత వికేంద్రీకరించి 315 ప్రారంభించాలని నిర్ణయించారు.

## దళితులు లక్ష్యంగా జగన్ దాడులు

**తణుకు-నవభూమి :**రాష్ట్రంలో దళితులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడిన ఘనత జగన్‌కు దక్కుతుందని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. తణుకు నియోజకర్గంలో మంగళవారం పర్యటించిన ఆమె మాట్లాడుతూ దళితులకు చెందాల్సిన పథకాలను జగన్ పాలనలో నిర్వీర్యం చేశారన్నారు. డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై చిత్ర హింసలకు గురి చేశారని, ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారని, ఇసుక కుంభకోణంపై ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువ కుడిని సాక్షాత్తు పోలీసు స్టేషన్‌లో కూర్చో పెట్టి శిరోముండనం చేశారని గుర్తు చేశారు. దళితులనే లక్ష్యంగా చేసుకొని అరాచకాలు చేశారని ఆమె దుయ్యబట్టారు.

టీడీఆర్ కుంభకోణంలో ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజల నుంచి చీత్కారాలు ఎదుర్కొన్నారని ఎద్దేవా చేసారు. స్వేచ్ఛ, సమానత్వం చూపించడా నికి తానే ఒక మార్గదర్శిగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి స్థాయిలో సామాన్యురాలి ఇంటికి వచ్చి అతిథ్యం స్వీకరించారని గుర్తు చేశారు. తనలాంటి సామాన్య ఉపాధ్యాయురాలు అసెంబ్లీకి వెళ్లిందంటే ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్షగా భావించాలన్నారు. దళిత వర్గానికి రెండు కళ్లు అంబేద్కర్, బాబు జగ్జీవన్ అన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ విగ్రహాలు దళితవాడల్లో ఒకేచోట ఏర్పాటు చేయడం దళితుల మధ్య ఐక్యతకు నిదర్శనం అన్నారు. వారి అడుగు జాడల్లో వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.వైసీపీ ప్రభుత్వంలో దళితుల పథకాలకు తిలోదకాలు ఇస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కే దక్కు తుందన్నారు.

ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ గంజాయిపై ఉక్కు పాదం మోపిన ఘనత మంత్రి అనితకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ మాట్లాడుతూ ఎక్కడకి వెళ్లిన ప్రజల చూపిస్తున్న ఆదరణ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శమన్నారు. గత ఏడాది మే 13న జరిగిన ఎన్నికల్లో 164 స్థానాల్లో గెలిపించిన ప్రజలు కూటమికి అధికారం అప్పజెప్పారని పేర్కొన్నారు.

టీడీపీ కుంచు కోట ఇల్లింద్రపర్రు అన్నారు. ముందుగా టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి అనితకు పోలీసులు గౌరవ వందనంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.